రెండో రోజు పరీక్షకు 446 మంది గైర్హాజరు

గుజరాతీపేట, మార్చి 19: జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. రెండోరోజు మంగళవారం జిల్లాలో 145 కేంద్రాల్లో హిందీ పరీక్ష నిర్వహించారు. 29,108 మందికి విద్యార్థులకుగానూ 28,662 మంది హాజరయ్యారు. 446 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లా విద్యాశాఖాధికారి కె.వెంకటేశ్వరరావు ఐదు కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలు పరిశీలించారు. ప్రతి విద్యార్థీ లాంగ్‌బెల్ అయినంత వరకు పరీక్షా కేంద్రంలో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

వలంటీర్‌కు నోటీసులు

- ఎన్నికల ప్రచారంలో పాల్గొనడంతో తొలగింపు



వలంటీర్‌కు నోటీసులు ఇస్తున్న దృశ్యం

మెళియాపుట్టి, మార్చి 19: వైసీపీ తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఓ వలంటీర్‌ను తొలగిస్తున్నట్టు ఎంపీడీవో జి.భాస్కరరావు మంగళవారం నోటీసులు జారీచేశారు. మెళియాపుట్టిలో ఇంటింటా వలంటీర్లు ప్రచారం చేపడుతున్న నేపథ్యంలో.. 'నిబంధనల ఉల్లంఘన' పేరిట మంగళవారం 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టి.. నివేదిక అందజేయాలని కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్.. ఎంపీడీవో భాస్కరరావుకు ఆదేశించారు. ఈ మేరకు ఎంపీడీవో భాస్కరరావు.. కార్యదర్శితో అప్పారావుతో విచారణ చేపట్టారు. మెళియాపుట్టిలోని క్లస్టర్ నెంబర్-6లో పనిచేస్తున్న వలంటీరు మాడుగుళ్ల మణి.. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్టు నిర్ధారించారు. దీంతో ఆయనకు షోకాజ్ నోటీసు జారీచేశామని, దానికి సమాధానం ఇవ్వకపోవడంతో విధుల నుంచి తొలగిస్తున్నట్టు ఎంపీడీవో నోటీసులు జారీచేశారని కార్యదర్శి అప్పారావు తెలిపారు. కాగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మిగిలిన వలంటీర్లపై చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి కుమారుడు ఓం శ్రీకృష్ణ మెళియాపుట్టిలో ప్రచారం చేసినప్పుడు సుమారు ఐదుగురు వలంటీర్లు పాల్గొన్నారు. వారిపై చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.



కోడ్ కూసినా.. పట్టని నిబంధనలు

శ్రీకాకుళం క్రైం, మార్చి 19: సార్వత్రిక ఎన్నికల కోడ్ నిబంధనలను శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి(జీజీహెచ్) అధికారులు, సిబ్బంది విస్మరించడం విమర్శలకు తావిస్తోంది. కోడ్ నిబంధనల ప్రకారం రాజకీయ నేతల చిత్రాలు, విగ్రహాలు కనిపించకుండా ముసుగులు వేయాలి. కాగా జీజీహెచ్‌లోని ఆక్సిజన్ ప్లాంట్ వద్ద ఫ్లెక్సీపై సీఎం జగన్ బొమ్మ దర్శనమివ్వడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు స్పందించి ఇటువంటి చిత్రాలు తొలగించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



టీడీపీలో చేరిన సింధువాడ పంచాయతీ వైసీపీ నాయకులు

తమ్మినేని దత్తత గ్రామంలో వైసీపీ ఖాళీ

- వీరమల్లిపేటలో వంద కుటుంబాలు టీడీపీలో చేరిక

సరుబుజ్జిలి, మార్చి 19: సరుబుజ్జిలి మండలంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు పెరుగుతున్నాయి. సింధువాడ పంచాయతీలోని స్పీకర్ తమ్మినేని సీతారాం దత్తత గ్రామమైన వీరమల్లిపేటలో వైసీపీ ఖాళీ అయింది. మంగళవారం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ సమక్షంలో సుమారు వంద కుటుంబాలు టీడీపీలో చేరాయి. ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు కూడా వైసీపీని వీడారు. 2002లో అప్పటి మంత్రిగా ఉన్న సీతారాం.. తమ్మినేని శ్రీరామ్మూర్తి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వీరమల్లిపేట గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. అప్పటి నుంచీ సీతారాం ఏ పార్టీలో ఉంటే.. ఆ పార్టీకే గ్రామస్థులంతా మద్దతు తెలుపుతూ ఎన్నికల్లో ఓట్లు వేసేవారు. ప్రస్తుతం సీతారాం ఆమదాలవలస నియోజకవర్గ వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. కాగా గ్రామస్థులంతా వైసీపీ పాలనపై విసిగిపోయి.. టీడీపీలో చేరడం చర్చనీయాంశంగా మారింది. తమ్మినేనికి షాక్ ఇచ్చినట్లైయింది. అలాగే సింధువాడ సమీపంలోని సరుబుజ్జిలి మండల వైసీపీ సేవాదళ్ కన్వీనర్ మీసాల అప్పలనాయుడు, విద్యాకమిటీ ఛైర్మన్ బడద ఎర్రన్నాయుడు, మాజీ సైనిక్ ఉద్యోగి ఊటపల్లి అప్పారావు, వైసీపీ కార్యకర్త సబ్బపూర్ణ ఆధ్వర్యంలో 30 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా, మండల అధ్యక్షులు మెండ దాసునాయుడు, తాడేల రాజారావు, జనసేన జిల్లా అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్, నియోజకవర్గ కన్వీనర్ పేడాడ రామ్మోహన్, ఇరు పార్టీల నాయకులు శివ్వాల సూర్యనారాయణ, కిల్లి సిద్దార్థ, తర్లాడ ఈశ్వరరావు, మీసాల రామారావు, పల్లి లక్ష్మీ, పైడి మురళీమోహన్ పాల్గొన్నారు.

సమన్వయంతో ఎన్నికల నియమావళి

- కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్

కలెక్టరేట్, మార్చి 19: సాధారణ ఎన్నికల నిర్వహణలో పొరపాట్లకు తావు లేకుండా సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఆర్‌వోలు, ఈఆర్‌వోలు, నోడల్ అధికారులు, ఎన్నికల ప్రత్యేక అధికారులతో ఆయన సమావేశమయ్యారు. సి-విజిల్, సువిధ, ఎంసీసీ తదితర అంశాలను కలెక్టర్ వివరించారు. ఎంసీసీ, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీడియో సర్వేలైన్స్, వీడియో వీవింగ్, స్టాటిక్ సర్వేలైన్స్, మీడియా మోనటరింగ్ టీంల వారికి సంబంధించిన విషయాలను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. ప్రతీ టీమ్‌కు మిగిలిన టీమ్‌లతో సంబంధం ఉంటుందని, దానిని అనుసరించి నియమావళి ప్రకారం తగిన చర్యలు చేపట్టాలన్నారు. నియమావళి అమలులో భాగంగా పార్టీ లేదా అభ్యర్థుల ఖర్చు, ర్యాలీలు, సమావేశాలు, ప్రకటనలు, బ్యానర్ అనుమతులు, వాటి ఖర్చులను లెక్కవేయడం, నాయకుల ఉపన్యాసాలు వంటి వాటిని ఫ్లైయింగ్ స్క్వాడ్ వీడియోల ద్వారా వీవింగ్ టీమ్ గుర్తిస్తుందని తెలిపారు. ఎమ్‌సీసీ, టీమ్ మోడల్ కోడ్‌ను 24 గంటలు గమనిస్తుందన్నారు. వివిధ పత్రికలలో వచ్చిన ప్రకటనలు, పెయిడ్ న్యూస్‌ను గుర్తించాలన్నారు. సినిమా థియేటర్లు, స్థానిక కేబుల్ టీవీలలో వచ్చే ప్రకటనలపై కూడా నివేదించాలని తెలిపారు. రోజూ నిర్దిష్ట సమయానికి ఈసీఐకి పంపాల్సిన నివేదికలు అందజేయాలన్నారు. ఫిర్యాదులపై తక్షణ స్పందన అవసరమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ నూరుల్‌కమర్, సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డీఆర్వో ఎం.గణపతిరావు, ఆర్డీవోలు సీహెచ్ రంగయ్య, భరత్‌నాయక్, ఐసీడీఎస్ పీడీ శాంతిశ్రీ, జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ రాణీ మోహన్, సీపీవో ప్రసన్నలక్ష్మి, లీడ్ బ్యాంకు మేనేజర్ సూర్యకిరణ్, జిల్లా ఆడిట్ అధికారి సుల్తానా, డీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, సెబ్ అధికారి తిరుపతి, ఔషధ నియంత్రణ అధికారి చంద్రరావు, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ అధికారి వాసుదేవరావు, సమాచార పౌరసంబంధాల అధికారి కె.చెన్నకేశవరావు, డీపీవో వేంకటేశ్వర్లు, గడ్డెమ్మ, చల్లా ఓబులేసు, నగేష్, చిట్టిరాజు, గణపతిరావు, జయప్రకాష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్

కేసులు సరే.. దర్యాప్తు ఏదీ?

- ఎత్తిపోతల పథకాల ట్రాన్స్‌ఫార్మర్లలో రాగి, ఆయిల్ చోరీ
- ఇప్పటివరకు ఐదుచోట్ల ఎత్తుకెళ్లిన దొంగలు

(టెక్కలి)

జిల్లాలో ఎత్తిపోతల పథకాల ట్రాన్స్‌ఫార్మర్లలో పలుచోట్ల రాగి, డీపీ ఆయిల్ చోరీకి గురవుతున్నాయి. నెలలు గడుస్తున్నా పోలీసుల దర్యాప్తు నత్తనడకన సాగుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాలో పాతపట్నం, శ్రీకాకుళం రూరల్, ఎచ్చెర్ల మండలాల్లో పలుచోట్ల, అలాగే టెక్కలి నియోజకవర్గ పరిధి వంశధార ప్రధాన ఎడమకాలువపై గల మదనగోపాల సాగరం ఎత్తిపోతల పథకం, పిట్టలసరియా, నారాయణ వలస, సుభద్రాపురం, చిన్నసాన, పొగిరి ఎత్తిపోతల పథకాల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలో లక్షల ఖరీదైన రాగి, డీపీ ఆయిల్ ఇటీవల చోరీ అయ్యాయి. టెక్కలి నియోజకవర్గ పరిధిలోని ఎత్తిపోతల పథకాల్లో సుమారు 2,500 కేజీల రాగి, సుమారు 1,800లీటర్ల డీపీ ఆయిల్ మాయమయ్యాయి. కోటబొమ్మాళి మండలం పరిధి చిన్నసాన ఎత్తిపోతల పథకంలో చెరో 500 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో సుమారు 800 కేజీల రాగి, 700 లీటర్ల డీపీ ఆయిల్ చోరీ అయ్యాయి. పొగిరి ఎత్తిపోతల పథకంలో 500కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో సుమారు 400 కేజీల రాగి, 350 లీటర్ల డీపీ ఆయిల్, నందిగాం మండలం సుభద్రాపురంలో 100కేవీఏ గల ట్రాన్స్‌ఫార్మర్‌లో సుమారు 200కేజీల రాగి, సుమారు 150 లీటర్ల డీపీ ఆయిల్ మాయమయ్యింది. కోటబొమ్మాళి మండలం నారాయణవలస ఎత్తిపోతల పథకంలో 315కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌లో సుమారు 250కేజీల రాగి, సుమారు 200 లీటర్ల డీపీ ఆయిల్, టెక్కలి మండలం మదనగోపాలసాగరం దరి పిట్టలసరియాలో 200కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌లో సుమారు 280కేజీల రాగి, సుమారు 250 లీటర్ల డీపీ ఆయిల్, సన్యాసినీలాపురం సమీపంలోని మదనగోపాలసాగరం ఎత్తిపోతల పథకంలో చెరో 500కేవీఏ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలో సుమారు 800 కేజీల రాగి, సుమారు 750 లీటర్ల డీపీ ఆయిల్ చోరీ అయ్యాయి. ఈ వరుస చోరీలతో ఏపీఎస్‌పీడీసీఎల్ అధికారులు కలవరపడుతున్నారు. ఆయా పోలీసుస్టేషన్ల పరిధిలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు దర్యాప్తు చేసి చోరీ ఘటనపై ఆరా తీస్తున్నారు. కాగా.. రాగి, డీపీ ఆయిల్ లేక ట్రాన్స్‌ఫార్మర్లు మొరాయిస్తున్నాయని, ఎత్తిపోతల పథకాల ద్వారా నీరందడం లేదని రైతులు వాపోతున్నారు. పోలీసులు దర్యాప్తు వేగవంతం చేయడంతోపాటు.. చోరీలకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు. ఈ విషయమై టెక్కలి సీఐ పి.పైడయ్య వద్ద ప్రస్తావించగా.. మదనగోపాలసాగరం ఎత్తిపోతల పథకం కింద రాగి చోరీకి గురైన ఫిర్యాదుపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఆ ప్రాంతంలో సీసీ కెమేరాల సౌకర్యం లేదని, వాటి పరిశీలనకు సిబ్బంది కూడా అందుబాటులో లేరన్నారు. చోరీకి పాల్పడిన వారు ఒడిశా వాసులై ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. దర్యాప్తు వేగవంతం చేస్తామని తెలిపారు.



మదనగోపాలసాగరం ఎత్తిపోతల పథకం ట్రాన్స్‌ఫార్మర్



పన్నుల వసూళ్లు.. అంతంతమాత్రమే

- ముగియనున్న ఆర్థిక సంవత్సరం
- లక్ష్యాలు చేరుకోని మునిసిపాలిటీలు
- రూ.18.60 కోట్ల మేర బకాయిలు

(ఇచ్ఛాపురం)

పన్నుల వసూళ్లలో మునిసిపాలిటీలు చతికిలపడ్డాయి. అధికారులు సమీక్షలు నిర్వహించినా, వడ్డీ రాయితీలు ప్రకటించినా, మునిసిపల్ సిబ్బంది హెచ్చరికలు జారీ చేసినా.. పన్నుల లక్ష్యాలను చేరుకోలేకపోయాయి. ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి లక్ష్యం రూ.37.40 కోట్లు. కాగా.. ఇప్పటివరకూ రూ.18.80 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. రూ.18.60కోట్లు బకాయిలు ఉన్నాయి. ఆస్తిపన్ను, తాగునీటి పన్నులు, ఖాళీ స్థలాలకు సంబంధించిన పన్నులు పేరుకుపోయాయి. పన్నుల వసూళ్లలో ఆమదాలవలస మునిసిపాలిటీ 57.40 శాతంతో ప్రథమస్థానంలో నిలిచింది. శ్రీకాకుళం కార్పొరేషన్ 48.70 శాతంతో చివరి స్థానంలో ఉంది. అధికారులు ఎంత హడావుడి చేసినా.. వడ్డీ రాయితీ అమలు చేసినా ఆశించిన స్థాయిలో యాజమానుల నుంచి స్పందన రాలేదు.

వసూలు వేగవంతం చేస్తున్నాం

ఇచ్ఛాపురం మునిసిపాలిటీలో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల పన్నుల వసూలు వేగవంతం చేస్తున్నాం. ఆస్తి పన్నుల బకాయిల్లో ప్రభుత్వం వడ్డీ మాఫీ చేసింది. దీనిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. ఈ నెలాఖరులోగా శతశాతం పన్నులు వసూలు చేయాలని అధికారులను ఆదేశించాం.

- ఎన్.రమేష్, మునిసిపల్ కమిషనర్, ఇచ్ఛాపురం



ఇదీ పరిస్థితి..

జిల్లాలో మొత్తం 78,036 అసెస్‌మెంట్స్ ఉన్నాయి. గతేడాది 35శాతం పన్నులు వసూలు కాగా.. ఈ ఏడాది వడ్డీ మాఫీ అమలు చేయడంతో ఇప్పటివరకూ 50.27 శాతం వసూలైంది.

- శ్రీకాకుళం కార్పొరేషన్‌లో 42,064 అసెస్‌మెంట్స్ ఉన్నాయి. పన్నుల లక్ష్యం రూ.26.82 కోట్లు కాగా.. రూ.13.06 కోట్లు (48.70 శాతం) వసూలు చేశారు.
- పలాస-కాశీబుగ్గ మునిసిపాలిటీలో 17,095 అసెస్‌మెంట్స్ ఉన్నాయి. పన్నుల లక్ష్యం రూ5.27కోట్లు కాగా.. రూ2.78కోట్లు (52.80 శాతం) వసూలు చేశారు.
- ఆమదాలవలస మునిసిపాలిటీలో 11,288 అసెస్‌మెంట్స్ ఉన్నాయి. పన్నుల లక్ష్యం రూ2.65కోట్లు కాగా.. రూ1.52కోట్లు (57.40 శాతం) వసూలు చేశారు.
- ఇచ్ఛాపురం మునిసిపాలిటీలో 7,589 అసెస్‌మెంట్స్ ఉన్నాయి. పన్నుల లక్ష్యం రూ2.65కోట్లు కాగా.. రూ1.43కోట్లు (53.90 శాతం) వసూలు చేశారు.

27 నుంచి జాతీయస్థాయి నాటిక పోటీలు

అరసవల్లి/శ్రీకాకుళంకల్చరల్, మార్చి 19: ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా ఈ నెల 27 నుంచి నాలుగు రోజుల పాటు జాతీయస్థాయి ఆహ్వాన నాటిక పోటీలు నిర్వహించనున్నట్లు సుమిత్ర కళా సమితి అధ్యక్షుడు ఇప్పిలి శంకరశర్మ తెలిపారు. ఈ మేరకు మంగళవారం నగరంలోని ఓ కల్యాణ మండపంలో పోటీల బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

27న కన్యాశుల్కం నాటకాన్ని ప్రదర్శిస్తామని, 28 నుంచి కౌసల్య సుప్రజా రామా, ఎడారిలో వాన చినుకు, మూల్యం, కబ్జా, ఇంద్రప్రస్థం, పక్కింటి మొగుడు తదితర నాటికలను ప్రదర్శించనున్నట్లు చెప్పారు.

లీడింగ్ ఫైర్‌మ్యాన్ రాజశేఖర్‌కు సేవాపతకం



శ్రీకాకుళం క్రైం, మార్చి 19: విధి నిర్వహణలో మెరుగైన సేవలందించిన ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం సేవాపతకాలను ప్రకటించింది. ఇందులో భాగంగా జిల్లా నుంచి అగ్నిమాపక శాఖలో లీడింగ్ ఫైర్‌మ్యాన్ గురుగబెల్లి రాజశేఖర్‌ను సేవాపతకానికి ఎంపిక చేసింది. జిల్లా నుంచి ఆయనొక్కరే ఎంపిక కావడం గమనార్హం. ఆమదాలవలస మండలం కృష్ణాపురానికి చెందిన రోజుకూలీ జోగారావు, వెంకటమ్మల కుమారుడు రాజశేఖర్.. 2011లో అగ్నిమాపక శాఖలో చేరారు. సోంపేట, పలాస, శ్రీకాకుళంలోని కేంద్రాల్లో పని చేశారు. ప్రస్తుతం ఎటాచ్‌మెంట్ కింద విశాఖపట్నం రీజనల్ కార్యాలయంలో లీడింగ్ ఫైర్‌మ్యాన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. రాజశేఖర్‌కు సేవా పతకం రావడంపై డీఎఫ్‌వో జె.మోహన్‌రావు, ఏడీఎఫ్‌వో వరప్రసాద్ తోటి సిబ్బంది, అభినందనలు తెలిపారు. రానున్న ఉగాదికి ఈ సేవాపతకాన్ని అందించనున్నారు.

'పది'పరీక్షలు పూర్తయ్యే వరకు 144 సెక్షన్

శ్రీకాకుళం క్రైం, మార్చి 19: పదో తరగతి పరీక్షలు పూర్తయ్యే వరకూ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఎస్పీ జీఆర్ రాధిక ఆదేశించారు. శ్రీకాకుళం నగరంలోని పదో తరగతి పరీక్షలు జరుగుతున్న పలు కేంద్రాలను ఆమె మంగళవారం పరిశీలించారు. కేంద్రాలకు విద్యార్థులు సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకెళ్లకుండా పక్కాగా తనిఖీలు చేయాలని పోలీసు సిబ్బందికి సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ షాపులు తెరవకుండా చూడాలన్నారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎస్పీ రాధిక ఆకాంక్షించారు.



కాలువ కాదు రోడ్డే

జి.సిగడాం మండలం పెంట గ్రామం నుంచి పొగిరి కూడలికి వెళ్లే.. సుమారు రెండున్నర కిలోమీటర్ల రహదారి పొడవునా వర్షపునీరు చేరి సాగునీటి కాలువను తలపిస్తోంది. రెండు నెలల కిందట బీటీ రహదారి నిర్మాణం కోసం రోడ్డుకు ఇరువైపులా రెంచీలు ఏర్పాటు చేశారు. మంగళవారం భారీ వర్షం కురవడంతో నీరు ఎటూ పోయేందుకు వీలులేక ప్రయాణికులు అవస్థలు పడ్డారు. పెంట గ్రామంలోని కాలువల్లో పూడికలు పేరుకుపోవడంతో.. మురుగునీరు రహదారిపై ప్రవహించడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. అలాగే పెంట, సీతంపేట, నాగులవలస, గేదెలపేట, బాతువ తదితర గ్రామాల్లో ఈదురుగాలులలో వర్షం కురిసింది. మొక్కజొన్న పంటను కాపాడుకునేందుకు రైతులు నానా అవస్థలు పడ్డారు.

- జి.సిగడాం



అకాల వర్షం

- చల్లబడిన వాతావరణం
- పంట నష్టం తప్పదని రైతుల్లో కలవరం

హిరమండలం/ ఎల్.ఎన్.పేట/జలుమూరు, మార్చి 19: జిల్లాలో హిరమండలం, ఎల్.ఎన్.పేట తదితర ప్రాంతాల్లో మంగళవారం ఉరుములు.. మెరుపులతో భారీ వర్షం కురిసింది. కొద్ది రోజులుగా వేసవికాలం ఆరంభంలోనే ఎండలు మండుతుండడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. కాగా మంగళవారం అకాల వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది. ప్రజలు సేదతీరారు. హిరమండలంలో సుమారు గంటన్నరకుపైగా వర్షం కురవడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఎల్.ఎన్.పేటలో ఉరుములు.. మెరుపుల శబ్దాలకు ప్రజలు భయాందోళన చెందారు. అకాల వర్షంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జలుమూరు మండలంలోని నగిరికటకం, అచ్యుతాపురం, కొమనాపల్లి తదితర ప్రాంతాల్లో జొన్న, చోడి పంటలు వర్షపునీటికి తడిచిపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటిని రక్షించుకునేందుకు పరదాలు కప్పినా ప్రయోజనం లేదని వాపోతున్నారు.



జలుమూరు : కొమనాపల్లిలో జొన్న,చోడిపంటలపై పరదాలు

'ప్రజాగళం' భద్రతా వైఫల్యాలపై విచారణ చేపట్టాలి

● టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష



పలాస, మార్చి 19: ప్రధాని మోదీ, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పాల్గొన్న చిలకలూరిపేట ప్రజాగళం బహిరంగ సభలో భద్రతా వైఫల్యాలు స్పష్టంగా కని పించాయని, వీటిపై విచారణ చేపట్టాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. భద్రతా వైఫల్యానికి బాధ్యులైన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఐదేళ్ల జగన్మోహన్‌రెడ్డి పాలనలో మంత్రులు అవినీతికి పాల్పడ్డారని సాక్షాత్తు ప్రధాని చెప్పడం రాష్ట్ర పరిస్థితి అర్థం చేసుకో వచ్చన్నారు. ప్రజాగ్రహం ఏ విధంగా ఉందో ఈ ప్రజాగళం ద్వారా స్పష్ట మైందని, ఒక దేశ ప్రధానికి ఇచ్చే భద్రత ఇదేనా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

పోలీసు ఉన్నతాధికారులపై చర్యలు తీసుకోవాలి

నరసన్నపేట: చిలకలూరిపేటలో ప్రధాని నరేంద్రమోదీ హాజరైన ప్రజాగళం సభ భద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నతాధికారులపై చీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణం చర్యలు తీసుకోవాలని నరసన్నపేట మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత ఉమ్మడి అభ్యర్థి బగ్గు రమణమూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. ప్రజాగళం సభకు లక్షలాది మంది జనం హాజరయ్యారని, వారిని నియంత్రించి ఎటువంటి ఘటనలు జరగకుండా పోలీసులు చోద్యం చూడడం దారుణమన్నారు. బీజేపీ, టీడీపీ, జనసేన తొలి ఎన్డీఏ సభ విజయవంతమైందని, ట్రాఫిక్ జామ్ వల్ల వేలాది మంది సభకు రాలేకపోయారని, రాష్ట్రంలో అరాచక పాలనకు అంతం చేసే దిశగా లక్షలాది మంది తరలి వచ్చారన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శిమ్మ చంద్రశేఖర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు కింజరాపు రామారావు, నాయకులు రోణంకి కృష్ణంనాయుడు, పీస కృష్ణ, ఉణ్న వెంకటేశ్వరరావు, డోల ప్రసాదరావు, కూన రమేష్, సరిపల్లి మధు, చలపాల మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎన్నికల ప్రచారానికి శ్రీకారం

ఉమ్మడి అభ్యర్థిగా బరిలో దిగనున్న బగ్గు రమణమూర్తి బుధవారం పోలాకి మండలం తలసముద్రం గ్రామంలో ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ కార్యక్రమానికి టీడీపీ-జనసేన- బీజేపీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పార్టీ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.



జలుమూరు: పార్టీ కండువా వేసి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

టీడీపీలో అంధవరం గ్రామస్థుల చేరిక

జలుమూరు: అంధవరం పంచాయతీ ఉప్పరపేట, పర్లాం గ్రామాలకు చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు. కత్తిరివానిపేట టీడీపీ కార్యాలయంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి వారికి కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఉప్పరపేట, పర్లాం గ్రామాలకు చెందిన గోనపు రమేష్, తాడేల అప్పన్న, తాడేల సింహాచలం, కొబగాపు రాజగోపాల్, మొగిలి లక్ష్మణ్, కోటిపల్లి చిన్నారావు తదితరులున్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు వెలమల రాజేంద్రనాయుడు, బగ్గు గోవిందరావు, కింజరాపు సత్యనారాయణ, పంచిరెడ్డి రామచంద్రరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

మంత్రికి ఓటమి భయం.. అందుకే శిరీషపై విషప్రచారం

పలాస: మంత్రి అప్పలరాజుకు ఓటమి భయం పట్టుకుందని, అందుకే టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషపై వైసీపీ నాయకులు విష ప్రచారం చేస్తున్నారని టీడీపీ నాయకులు ఆరోపించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి లొడగల కామేశ్వరరావుయాదవ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు బడ్డ నాగరాజు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గాలి కృష్ణారావు విలేకరులతో మాట్లాడుతూ.. వైసీపీ సోషల్ మీడియా వికృత చేష్టలపై మండిపడ్డారు. రాష్ట్రంలో ఇంకా టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థుల తుది జాబితా విడుదల కాకముందే శిరీషకు టికెట్ రాదని, ఆమె ఆత్మహత్యకు పాల్పడ తారని బెదిరిస్తూ పోస్టింగ్‌లు పెడుతూ పైశాచికానందాన్ని పొందుతున్నారన్నారు. ఈ వ్యవహారాన్ని పలాస ఎన్నికల అధికారి దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో టంకాల రవి శంకర్ గుప్తా, యవ్వారి మోహనరావు, గురిటి సూర్యనారాయణ, సప్ప నవీన్, దడియాల నర్సింహులు, అంబటి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

గ్రామాల్లో బాబు ష్యూరిటీ.. సూపర్ సిక్స్‌పై అవగాహన

టీడీపీ అధిష్ఠానం ఆదేశాల మేరకు గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మంగళవారం పలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి టీడీపీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు.



జలుమూరు (సారవకోట): చీడిపూడిలో భవిష్యత్తుకు గ్యారెంటీ పత్రాలను అందిస్తున్న కత్తిరి వెంకటరమణ

సంపద సృష్టితోనే రాష్ట్ర సంక్షేమం

జలుమూరు (సారవకోట): రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం అప్పులతో కాదని, సంపద సృష్టితోనే సాధ్యమని టీడీపీ మండల అధ్యక్షుడు కత్తిరి వెంకటరమణ అన్నారు. చీడిపూడి, బుడితి, మాకివలస గ్రామాల్లో మంగళవారం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ నిర్వహించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రాభివృద్ధి 30 ఏళ్ల వెనక్కి వెళ్లిందన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించడం ద్వారా రాష్ట్రాన్ని మరలా దారిలో పెట్టవచ్చన్నారు. కార్యక్రమంలో నాయకులు నిక్కు జనార్దనరావు, మద్ది భీమారావు, గొలివి శ్రీనివాసరావు, చల్ల ఆనందరావు, వేణుగోపాలరావు పాల్గొన్నారు. ● **టెక్కలి:** టెక్కలి మండలం మేఘవరం పంచాయతీలో మంగళవారం టీడీపీ మండల అధ్యక్షుడు బగాది శేషగిరి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలతో న్యాయం

గంటపేట(పోలాకి): టీడీపీ-జనసేన అధినేతలు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందని టీడీపీ మండల అధ్యక్షుడు మిరిబ్బిల్లి వెంకటప్పల నాయుడు అన్నారు. మంగళవారం పోలాకి పంచాయతీ గంటపేటలో శంఖారావం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు అందించి అవగాహన కలిగించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న బగ్గు రమణమూర్తిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంబాబు, యువజన నాయకులు, బూత్‌కమిటీ సభ్యులు, స్వయంశక్తి మహిళలు పాల్గొన్నారు.



టెక్కలి: జీడిపేటలో అవగాహన కల్పిస్తున్న నాయకులు

ఓటు హక్కును వినియోగించుకోవాలి

రాళ్లపాడు(పోలాకి): ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతూ వెలుగు, రెవెన్యూ సిబ్బంది రాళ్లపాడు గ్రామంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. వెలుగు ఏపీఎం గోరురాజారావు, తహసీల్దార్ కార్యాలయం ఎదుట డీటీ శ్రీనివాసరావు వీఆర్వోల ఆధ్వర్యంలో మానవహారం, ర్యాలీ చేపట్టి ఓటు ప్రాధాన్యతను వివరించారు. కార్యక్ర మంలో వెలుగు సీసీ శాంతి, పార్వతి, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగంపై ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నందిగాం: నందిగాంలో ఓటుహక్కు విని యోగంపై వెలుగు ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ, మానవహారం చేపట్టారు. ఏపీఎం జాంబ వతి ఆధ్వర్యంలో సీసీలు, ఎంఎంఎస్ ప్రతినిధు లు, ఎస్‌హెచ్‌జీ సభ్యులు ఓటు వేయండి.. ప్రజా స్వామ్యాన్ని కాపాడండి, ఓటుహక్కు మీ జన్మహక్కు, ప్రలోభాలకు లొంగకండి. నిర్భయంగా ఓటేయండి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ ఎస్.భాగ్యలక్ష్మి, సీని యర్ సహాయకుడు ఇ.సింహాచలం, ఆర్ఐ కిరణ్, సీసీలు నీలవేణి, తిరుమలాదేవి, హరిప్రియ, లీలావతి, సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు తూచ్..

మెళియాపుట్టి: ప్రభుత్వ భవనాలకు గతంలో వేసిన వైసీపీ రంగులు మార్చాలని గతం లో హైకోర్టు ఆదేశాలిచ్చినా క్షేత్రస్థాయిలో అమలు కాలేదు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలు లోకి వచ్చినా ముకుందపురంలో ఉన్న వాటర్ ట్యాంక్‌కు వేసిన వైసీపీ రంగులను మార్చక పోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల నిబంధనలను అధికారులు పట్టించుకోవడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి.

వాటర్‌ట్యాంకుకు ఉన్న వైసీపీ రంగులు



పాతపట్నంలో పోలీసుల మార్చ్‌ఫాస్ట్



పాతపట్నం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో 40 మందితో కూడిన కేంద్ర బలగాలు మంగళ వారం పాతపట్నం చేరుకున్నాయి. ఈ సందర్భంగా సీఐ ఎస్.సాయి, ఎస్ఐ మహమ్మద్‌యాశిన్ పర్యవేక్షణలో పట్టణంలో మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. దువ్వారవీధి తదితర ప్రధాన వీధుల్లో ర్యాలీ చేపట్టారు.

కోడ్ ఉల్లంఘించిన వారిపై కేసులు

గొట్టిపల్లి(ఎల్.ఎన్.పేట): సార్వత్రిక ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని ఎంపీడీవో జి.గిరిబాల పేర్కొన్నారు. గొట్టిపల్లి, మోదుగవలస గ్రామాల్లోని ఇళ్లు, బహి రంగ ప్రదేశాల్లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు, బ్యానర్లు, పోస్టర్లు, హోర్డింగ్‌లను మంగళవారం తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల నియమావళి ప్రకారం పోలింగ్ పూర్తయి ఫలితాలు వెలువడేంతవరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందన్నారు. అంతవరకు ఎటువంటి బ్యానర్లు పెట్టకూడదన్నారు. ఒకవేళ పెట్టాలనుకుంటే నియోజకవర్గ ఎన్నికల అధికారి అనుమతిని తప్పనిసరిగా పొందాలని ఆమె స్పష్టం చేశారు.



గొట్టిపల్లిలో ఇంటి గోడకు ఉన్న ఫ్లెక్సీని తీయిస్తున్న ఎంపీడీవో

ఎన్నికల కోడ్ అమలు చేయాలి

హిరమండలం: ఎన్నికల కోడ్‌ను పక్కాగా అమలు చేయాలని ఎంపీడీవో స్వరూపరాణి అన్నారు. మంగళవారం ఎంఎల్‌పురం, కిట్టాలపాడు సచివాలయా లను తనిఖీ చేశారు. ఎన్నికల కోడ్ అమలును పరిశీలించారు. ఇంకా ఎక్కడైనా రాజకీయ నాయకుల పోస్టర్లు, ఫ్లెక్సీలుంటే తొలగించాలని, విగ్రహాలకు ముసుగులు వేయాలని సూచించారు.

పైప్‌లైన్ లీక్‌తో తాగునీరు వృథా

ఎల్.ఎన్.పేట: లక్ష్మీనర్సుపేట జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలో పైప్ లైన్ లీకై తాగు నీరు వృథా అవుతోంది. దీంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మిరియాపల్లి, వాడవలస, దబ్బపాడు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. మిరియాపల్లి వద్ద వంశధార నదిలో సుమారు రూ.13 కోట్లతో ఏర్పాటుచేసిన మెగా రక్షిత నీటి పథకం ద్వారా మండలంలోని అన్ని గ్రామాలకు తాగునీరు సరఫరా జరుగు తోంది. దీనికి సంబంధించి ప్రధాన పైప్ లైన్లు పాడై ఎప్పటికప్పుడు నీరు రాకపోవడంతో ఇక్కట్లకు గురవుతున్నామని వారు వాపోతున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



వృథాగా పోతున్న తాగునీరు

విగ్రహాలకు క్షీర, ధాన్యాధివాసాలు

పల్లిపేట(పోలాకి): పల్లిపేటలో వేదపండితులు చామర్తి శ్రీనివాసాచార్యులు, మావుడూరి గురునాథ శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోదండరామ స్వామి ఆలయ ప్రారంభం, విగ్రహ ప్రతిష్ఠోత్సవం మంగళవారం కొనసాగాయి. ఈ సందర్భంగా విగ్రహాలకు క్షీర, ధాన్యాధివాసాలు చేపట్టారు. పుణ్యాహవచనం, ఛాయాధివాసం, పురుష వాస్తు మండపారాధన, శోడష మహన్యాస విశేష హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

ఎన్డీఏ కూటమి విజయం కోసం ప్రత్యేక పూజలు

పాతపట్నం: త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించాలని కోరుతూ మంగళవారం టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్ ఆధ్వర్యంలో నీలమణిదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైల లక్ష్మయ్య, దువ్వారి ఉదయ్‌భాస్కర్ మడ్డు రామారావు, సైలాడ సతీష్, అక్కుంద్ర సన్యాసి, కలమట భుజంగరావు, బెజ్జిపల్లి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి రట్టి వల్లభ స్వామి డోలోత్సవం

హరిపురం: మందస మండలం తీరప్రాంతమైన రట్టి గ్రామంలోని వల్లభ నారాయణ స్వామి ఆలయం 216 ఏళ్ల కిందట నిర్మించినట్లు కట్టడాల ద్వారా తెలుస్తోంది. దేవతలచే నిర్మితమైనట్లు పురాణ గాథ చెప్పబడుతున్న ఈ ఆలయంలో బుధవారం నుంచి ఆరు రోజుల పాటు డోలోత్సవాలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఆలయ అర్చకులు రట్టి సీతారాం, నీలకంఠం, ప్రహ్లాదుల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రతి ఏటా ఫాల్గుణ శుద్ధ దశమి నుంచి పౌర్ణమి వరకు ఈ ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఇక్కడి స్వామి పాలచెట్టు కాండంతో తయారుచేసిన విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజిస్తున్నారు. ఇక్కడ నిర్మించిన గరుడ స్తంభానికి ఓ విశిష్టత ఉంది. దీనిని ఆలింగనం చేసుకుంటే సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం. అన్ని పుణ్యక్షేత్రాలు దర్శించి చివరిగా రట్టి వల్లభ నారాయణ స్వామి దర్శనంతో సంపూర్ణ యాత్ర ముగిస్తారు. ఒడిశా, కోల్‌కతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఇక్కడి యాత్రలో పాల్గొనడం విశేషం. జీవ నోపాధి కోసం వలస వెళ్లిన వారు ఈ యాత్రలో పాల్గొనేం దుకు స్వగ్రామాలకు తరలివస్తారు. వల్లభ నారాయణుడికి మట్టి కలశాలతో ప్రసాదం తయారు చేసి స్వామికి నివేదన చేస్తారు.

కార్యక్రమాలివే..

వల్లభ నారాయణ స్వామి డోలోత్సవాల సందర్భంగా బుధవారం రాత్రి 9 గంటలకు అంకురార్పణ. అనంతరం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గురువారం ఏకాదశి పంచామృతాలతో అభిషేకాలు, స్వామి తిరువీధి, శుక్రవారం ధ్వజారోహణ, విశేష హోమాలు, శనివారం విశేష పూజలు, ఆదివారం మఖ కామదహనోత్సవం, సోమవారం పౌర్ణమి రోజున డోలోత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ఈవో ప్రభాకరరావు తెలిపారు.



వల్లభ నారాయణస్వామి ఆలయం

కొత్త విధానాలతో అధిక దిగుబడి

పలాస: జీడి సాగులో పాత పద్ధతులను పాటించడం వల్ల దిగుబడి తగ్గుతుందని, కొత్త విధానాలను అవలంబించడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని ఉద్యానవన శాఖ అధికా రులు పేర్కొన్నారు. స్థానిక జీడిపప్పు ఉత్పత్తిదారులసంఘం భవనంలో జీడి రైతులకు అవగా హన కార్యక్రమం నిర్వహించారు. వీఆర్ గూడెం ఉద్యానవనశాఖ డైరెక్టర్ ఎల్.నారంనాయుడు మాట్లాడుతూ.. దేశం లో జీడి గింజలు హెక్టారుకు సరాసరి 750 కిలోలుగా ఉందని, అంటు మొక్కలు నాటడం, కత్తిరింపులు, ఎరువులు, పోషక యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా హెక్టారుకు 1500 నుంచి 2 వేల కిలోల దిగుబడి సాధించవచ్చన్నారు. పిక్కనాటడం వల్ల వచ్చే జీడి ఫలసాయం తక్కువగా ఉంటుందని, అంటుమొక్కలను వినియోగించాలని సూచించారు. పలాసలో ఉన్న జీడి పరిశ్రమలకు తగినంత ముడిసరకు అందడం లేదని, ఇతర దేశాలపై ఆధారపడాల్సి వస్తోందని, రైతులు ఇప్పటి నుంచి సక్రమమైన పద్ధతులను పాటించడం ద్వారా అధికంగా జీడి పిక్కలను అందించవచ్చన్నారు. పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా యాజమాన్య పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు బీవీ చలపతిరావు, బీవీకే భగవాన్, వి.హరికుమార్, ఉద్యాన వనశాఖాధికారి వీవీ ప్రసాదరావు, శంకర్‌దాస్, సునీత, మాధవీలత, మంగమ్మ, సుదర్శన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉద్యానవన శాస్త్రవేత్త

అనధికారికంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి



డీఈవోకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

టెక్కలి: టెక్కలి ఉప విద్యాశాఖ కార్యాలయంలో అనధికారికంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులు నగేష్, సురేష్‌లపై చర్య లు తీసుకోవాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.కిషోర్ కుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్.బాబూరావు, బి.శ్రీరామ్మూర్తి కోరారు. ఈ మేరకు మంగళవారం డీఈవో వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. స్పాట్ వేల్యూషన్‌కు సంబంధించి దీర్ఘ కాలిక వ్యాధులతో బాధ పడుతున్న వారు, గర్భిణులు, చిన్నపిల్లల తల్లులు, వయస్సు పైబడిన వారికి కోరుకున్న సందర్భంలో స్పాట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. వేసవి దృష్ట్యా స్పాట్ కేంద్రంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, డీఈవో కార్యాలయంలో పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చౌదరి రవీంద్ర, బి.రవికుమార్, హెచ్. అన్నాజీరావు, జి.సురేష్, ఎస్.స్వర్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు ఆటోలే దిక్కు



నందిగాం: పదో తరగతి విద్యార్థులు పరీక్షలకు కేంద్రాలకు చేరేందుకు ఆటోలే దిక్కయ్యాయి. కణితివూరు, కాపుతెంబూరు, రౌతుపురం తదితర ఉన్నత పాఠశాలల పదో తరగతి విద్యార్థులు నందిగాం పరీక్షా కేంద్రానికి వచ్చేందుకు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. ఉదయం 8.30 గంటలకు ఆటోల ద్వారా కేంద్రాలకు చేకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

మృతుడి కుటుంబానికి సాయం

వజ్రపుకొత్తూరు: చినదోకులపాడు గ్రామానికి చెందిన రెయ్యి శాంతారావు ఇటీవల అనా రోగ్యంతో మృతి చెందగా మిత్రులు రూ.10 వేల సాయాన్ని ఆయన భార్యకు మంగళవారం అందించారు. పల్లిసారధి హైస్కూల్‌లో కలిసి చదువుకున్న వీరు శాంతారావు మృతికి సంతాపం తెలిపి ఆ కుటుంబాన్ని ఓదార్చారు. కార్యక్రమంలో స్నేహి తులు కృష్ణవేణి, గోవిందు, జానకి, భాను పాల్గొన్నారు.

పాత ధరకే గ్యాస్ విక్రయం

● అధికారుల పర్యవేక్షణ లోపం

వజ్రపుకొత్తూరు: గ్యాస్ దిమ్మపై రూ.100 తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించినా క్షేత్రస్థాయిలో ఆ ఆదేశాలు అమలుకావడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికీ కొన్ని ఏజెన్సీలు పాతధరలనే వసూలు చేస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేంద్రం సబ్సిడీ మినహాయించి సిలిండర్‌కు రూ. 833 వసూలు చేయాల్సి ఉన్నప్పటికీ కొన్ని కంపెనీలు రూ. 900, మరికొన్ని ఏజెన్సీలు రూ.950 వసూలు చేస్తున్నాయని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధర తగ్గించినా కొన్ని ఏజెన్సీలు తగ్గించకపోవడంపై ఆందోళన చెందుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే ఇలా జరుగుతోందని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. దీనిపై డిప్యూటీ తహసీల్దార్ వి.గిరిరాజు వద్ద 'ఆంధ్రజ్యోతి' ప్రస్తావించగా రసీదుపై ఉన్న ధర కంటే ఎక్కువ తీసుకోకూడదని, అధిక ధరలు వసూలు చేసే ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటా మన్నారు. అధికధరలు వసూలు చేస్తే ఫిర్యాదు చేయాలని ఆయన పేర్కొన్నారు.

బ్యాంకింగ్ సేవలపై అవగాహన

టెక్కలి: ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-3 ఆధ్వర్యంలో ధర్మనీలాపురంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా మంగళవారం బ్యాంకింగ్ సేవలపై ఐసీఐసీఐ బ్యాంకు అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారి శివప్రసాద్ మాట్లాడుతూ.. డెబిట్, క్రెడిట్ కార్డు వినియోగాన్ని వివరించారు. ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు సేంద్రియ వ్యవసాయ విధానాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ పీవో డి.వాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు రామలింగేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం

టెక్కలి: టెక్కలి చేరివీధిలోని ఉమారామలింగేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం బుధవారం నిర్వహించనున్నట్లుకమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 9 గంటలకు స్వామి కల్యాణం, 11 గంటల నుంచి భక్తిగీతాలాపన, మధ్యాహ్నం 12 గంటలకు అన్నప్రసాద వితరణ, సాయంత్రం 6 గంటలకు స్వామివారి తిరువీధి నిర్వహించనున్నామని, భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రియాగ్రహారం ప్రిన్సిపాల్‌గా నాగకుమారి

పోలాకి: ప్రియాగ్రహారం గరిమెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఎస్‌ఎస్‌ఎస్ నాగకుమారి బాధ్యతలు స్వీకరించినట్లు అధ్యాపక సంఘం నాయకుడు ధనుంజయరావు తెలి పారు. ఇంతవరకు ఇంగ్లీష్ అధ్యాపకుడు నాగేంద్రశర్మ ఇన్‌చార్జ్‌గా వ్యవహరించారని, నాగ కుమారిని నియమిస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయన్నారు.

ఏప్రిల్ 15 వరకు ఓటరుగా నమోదుకు అవకాశం

హిరమండలం: కొత్తగా ఓటు నమోదు చేసుకునేందుకు ఏప్రిల్ 15 వరకు గడువు ఉందని తహసీల్దార్ బి.సుధాకర్ తెలిపారు. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు దరఖాస్తు చేసుకో వాలని కోరారు. ఆన్‌లైన్‌లో గాని, తహసీల్దార్ కార్యాలయంలో గాని దరఖాస్తు చేసుకో వచ్చన్నారు.

పబ్లిక్ నోటీసు

[illegible]

D.V.Viveikananda, Advocate, Tekkali, Cell : 9440436751

FORM No.3 (See Rule 7)
In the family court at parlakhemundi, District Gajapati
Proceeding No_C.P 73/2023

Ulliom Raika .... Petitioner(s) Applicant
Versus
Battula Sudharani .... Opposite Party(s)/Respondent(s)

To,
Battula Sudharani, W/o Ulliom Raika, D/o. Battula Sundar Rao, Govt. Teacher, C/o. K.Rojamma, At, Indira Colony, PO. Brahmana Tarala, Peda Sananam, Palasa Mandalam, P.S-Kasibugga, Dist. Srikakulam, Andhra Pradesh.

Whereas the above named petitioner has instituted a petition against you, as set out in the petition for divorce as (Annexed with petition and annexure).

and whereas the petition will be placed for direction on 5th april of 2024.

you are hereby summoned to appear before the family court to answer the petitioner's claim on the said 5th day of april 2024 at 7.0' Clock and.

Take notice thar on the day before mentioned after hearing parties who appear directions will be given by the judge to the date of hearing before a counselor of the family court and other matters concerning the petition and

Take further notice that if you fail to appear before the judge on the day the petition may be ordered to be set down on board on the same day any subsequent days as "undefended" and you will be liable to have a decree or order passed against you.

Witness Judge at Aforesaid this 13th day of march 2024

A. Joga Rao
Advocate

ఆంధ్రజ్యోతి
మా అక్షరం - మీ ఆయుధం
ఆంధ్రజ్యోతి దినపత్రిక చందాదారులుగా చేరాలన్నా, పత్రిక సరఫరాలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఈ నెంబర్లకు సంప్రదించగలరు.
ACM : 9985411514, శ్రీకాకుళం : 9985411535
రాజాం : 9494691912, పలాస : 9985411532



ANDHRA JYOTHI CLASSIFIEDS
ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి
అచిరకాలంలో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా! అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లలో ఏ నెంబరు కైనా ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు, పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్ప వచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు.
ఫోన్ నెంబర్లు
ACM : 99854 11514
ACO-1 : 99854 00079
ACO-2 : 99854 11535
Office : 08942 - 281995

CHANGE OF NAME
★ I, **VOONA VAMSI** (Old Name), S/o. Voona Nagaraju, resident of 11-3-20/A, Chinna Baratam Veedhi, Srikakulam. Change my name from **VOONA VAMSI** (Old Name) to **VOONNA VAMSI** (New Name) hence forth I am being called as **VOONNA VAMSI** (New Name), S/o. Voona Nagaraju for all purposes.
AJV_182786

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

క్లాసిఫైడ్స్ సంప్రదించాల్సిన నెంబర్లు:
శ్రీకాకుళం: 9985465497, నరసన్నపేట: 9985425891
టెక్కలి: 9949607029, పలాస: 9985411524
సోంపేట: 9989281099, రాజాం : 9573179776

ABN ఆంధ్రజ్యోతి
ఏబీఎన్- ఆంధ్రజ్యోతిలో మరిన్ని క్రైం వార్తల కోసం ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి
మీ స్మార్ట్‌ఫోన్‌లో యాప్ స్టోర్ నుంచి క్యూఆర్ కోడ్ స్కానర్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకుంటే, మీ ఫోన్ కెమెరా ద్వారా ఈ కోడ్‌ను స్కాన్ చేయవచ్చు.

రైల్వే ప్రయాణికురాలికి గాయాలు

ఆమదాలవలస: శ్రీకాకుళం రోడ్ (ఆమదాలవలస) రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న ఆధునికీకరణ పనుల్లో సంబంధిత అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో పొట్నూరు యామిని అనే ప్రయాణికురాలు గాయపడింది. గార మండలం సతివాడ గ్రామానికి చెందిన యామిని తన కుటుంబ సభ్యులతో కలిసి విశాఖపట్నం వెళ్లడానికి సోమవారం ఉదయం రైల్వేస్టేషన్‌కు చేరుకుంది. రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న ఆధునీకకరణ పనుల్లో భాగంగా రైల్వే సిబ్బంది కాంక్రీట్ గోడకు డ్రిల్లింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తూ డ్రిల్లింగ్ మిషన్ తగిలి యామిని కుడికాలు విరిగిపోయింది. ఆమెను చికిత్స నిమిత్తం 108 వాహనంలో కుటుంబ సభ్యులు రాగోలు జెమ్స్ ఆసుపత్రికి తరలించారు.

గడ్డి కుప్ప దగ్ధం

శ్రీకాకుళం క్రైం: నగరంలోని జిల్లా కోర్టు సమీపంలో ఉన్న చిరంజీవినగర్‌లో మంగళవారం గడ్డి కుప్ప దగ్ధమైంది. సంపతిరావు వెంకటసత్యనారాయణ అనే వ్యక్తి నాలుగు బండ్ల గడ్డిని తన ఇంటి పెరట్లో కుప్పగా వేశాడు. అయితే ఇంటి వెనుక ఉన్న పిచ్చి మొక్కలను కొందరు వ్యక్తులు తొలగించి నిప్పు పెట్టారు. ఈ నిప్పురవ్వలు గడ్డికుప్పపై పడడంతో మంటలు చెలరేగాయి. వెంటనే సత్యనారాయణ అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. ఏడీఎఫ్‌వో వరప్రసాద్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. రూ.10 వేల ఆస్తి నష్టం జరిగిందని అగ్నిమాపక అధికారులు అంచనా వేస్తున్నారు.

నీటి చౌర్యానికి పాల్పడితే చర్యలు తప్పవు



పార్క్ పనులను పరిశీలిస్తున్న కమిషనర్ అన్సారియా

శ్రీకాకుళం అర్బన్: నగరంలో ఇంటి కొళాయిలకు మోటార్లు బిగించి నీటి చౌర్యానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ తమీమ్‌అన్సారియా అన్నారు. గూనపాలెం సచివాలయం డివిజన్ పరిధిలో కొళాయి కనెక్షన్లను మంగళవారం ఆమె పరిశీలించారు. నీటి చౌర్యానికి పాల్పడిన వారిని గుర్తించి అపరాధ రుసుం విధించారు. వేసవిలో కూడా నీటి సమస్య లేకుండా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. అనంతరం గూనపాలెంలో ఆధునీకరించనున్న పార్క్‌ను పరిశీలించారు.

'ఆస్పత్రుల్లో రాజకీయ నేతల ఫొటోలు ఉండరాదు'



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో మీనాక్షి

అరసవల్లి: జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్స్‌లో రాజకీయ నాయకుల ఫొటోలు ఉండరాదని జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి బొడ్డేపల్లి మీనాక్షి అన్నారు. ఎక్కడైనా ఉంటే వెంటనే తొలగించాలని ఆదేశించారు. మంగళవారం వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వేసవి దృష్ట్యా వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. తెలుపురంగు కాటన్ వస్త్రాలు ధరించాలని, టోపీ పెట్టుకోవాలని, ఎండలో నుంచి వచ్చిన వెంటనే నీరు గానీ, నిమ్మరసం గానీ, కొబ్బరినీరు గానీ తాగాలన్నారు. ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజ్, ఓఆర్ఎస్ కలిపిన నీటిని తాగడం వలన వడదెబ్బ నుంచి సత్వర ఉపశమనం లభిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో డీఐఏ డా.ఈశ్వరీదేవి, మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ, డా.ప్రవీణ్‌కుమార్, వేంకటేశ్వరరావు, మోహిని తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు సింగుపురం యువకుడు



శెంగళరావు

శ్రీకాకుళం స్పోర్ట్స్: జాతీయస్థాయి సీనియర్స్ కబడ్డీ పోటీలకు శ్రీకాకుళం మండలం సింగుపురం గ్రామానికి చెందిన ఉంకిలి శెంగళరావు ఎంపికయ్యాడు. ఈ పోటీల్లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టులో శెంగళరావుకు స్థానం కల్పించినట్లు రాష్ట్ర కబడ్డీ సంఘం కార్యదర్శి ఎ.శ్రీకాంత్ నుంచి ఉత్తర్వులు అందాయి. ఈ పోటీలు 21 నుంచి 24వ తేదీ వరకు మహారాష్ట్ర హమీద్‌నగర్‌లో జరగనున్నాయి. శెంగళరావు ఎంపికపై జిల్లా కబడ్డీ సంఘం ప్రధాన కార్యదర్శి సాధు శ్రీనివాసరావు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంచాలి

కలెక్టరేట్: ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. విజయవాడ నుంచి మంగళవారం ఆయన అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ మంజీర్ జిలానీ సమూన్, జేసీ ఎం.నవీన్ తదితర అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. సీఈసీ మాట్లాడుతూ జిల్లా సరిహద్దులోని చెక్‌పోస్టుల వద్ద వాహనాలపై నిఘా పెంచి, వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించాలని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని ఆదేశించారు. సి-విజిల్ యాప్ ద్వారా అందే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని చెప్పారు. రాజకీయ పార్టీలకు నూతన అనుమతులు ఇచ్చే విషయంలో అందరికీ సమాన హక్కులు, అవకాశాలు, పరిమితులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డీఆర్వో ఎం.గణపతిరావు ఆర్డీవోలు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ తవ్వకాలు ఆపాలి

- గొండు శంకర్ ఆధ్వర్యంలో నిరసన



బూరవెల్లి ఇసుక ర్యాంప్ వద్ద నిరసన తెలుపుతున్న గొండు శంకర్, గ్రామస్థులు

గార: మండలంలోని బూరవెల్లి వద్ద వంశధార నదిలో జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలను ఆపాలని టీడీపీ నాయకుడు గొండు శంకర్ అన్నారు. మంగళవారం ఆయన ఆధ్వర్యంలో స్థానికులు, పార్టీ కార్యకర్తలు వంశధార నది వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. అధికారులు ఇచ్చిన అనుమతులు కంటే ఎక్కువ లోతుగా తవ్వకాలు చేస్తున్నారని, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలను పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. ఫలితంగా భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని తెలిపారు. ఎన్నికల కోడ్ వచ్చినా అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే ఈ ర్యాంపును నిలుపుదల చేయాలని శంకర్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జి.భాస్కర రావు, టీడీపీ మండల అధ్యక్షుడు గొండు వెంకటరమణమూర్తి, నాయకులు కె.ఆదినారాయణ, కె.జగదీష్, చిన్నారావు, అచ్యుతరావు, రెడ్డి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బటన్ నొక్కిన డబ్బులు ఎక్కడ?

- లబ్ధిదారుల ఖాతాల్లోకి ఎప్పుడు జమ అవుతాయి
- విద్యార్థుల జీవితాలతో ఆటలొద్దు
- ఎంపీ రామ్మోహన్‌నాయుడు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు రవికుమార్

సరుబుజ్జిలి, మార్చి 19: రాష్ట్రంలో సైకో సీఎం జగన్‌రెడ్డి బటన్ నొక్కిన డబ్బులు ఎటు వెళ్లాయని ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ ప్రశ్నించారు. మంగళవారం యరగాం గ్రామంలో టీడీపీ నాయకుడు గురువు తిరుమలరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సూపర్‌సిక్స్ శంఖారావం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో విద్యాదీవెన, విద్యా వసతి, ఆసరా వడ్డీలకు సంబంధించి సీఎం జగన్‌రెడ్డి బటన్ నొక్కినప్పటికీ నేటికీ లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బులు జమ కాలేదన్నారు. విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుకుంటుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు మెండ దాసునాయుడు, జనసేన కన్వీనర్ పేడాడ రామ్మోహన్, టీడీపీ నాయకులు రావాడ నాగభూషణ్, గురువు గోవిందరావు, తవిటినాయుడు, శివ్వాల సూర్యనారాయణ, కిల్లి సిద్దార్ధ, తాడేలా రాజారావు, మీసాల రామారావు, కందుల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే పేదలకు న్యాయం

ఇచ్ఛాపురం: టీడీపీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని పాయితారి పంచాయతీ ఇన్‌చార్జి లోపింటి పద్మనాభం అన్నారు. మంగళవారం పాయితారి గ్రామంలో సూపర్ సిక్స్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులకు సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాయకులు ప్రకాష్‌చంద్రనాయక్, గిన్ని బాలరాజురెడ్డి, కేశవరావు, మురళి పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రంలో సంక్షేమం

కవిటి: టీడీపీ అధినేత చంద్రబాబుతోనే రాష్ట్రంలో సంక్షేమం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే బి.అశోక్ సతీమణి నీలోత్పల అన్నారు. శిలగాం పంచాయతీలో మంగళవారం ఆమె పర్యటించారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రతీ కుటుంబానికి మేలు జరుగుతుందన్నారు. ఎమ్మెల్యేగా బి.అశోక్, ఎంపీగా కె.రామ్మోహన్‌నాయుడును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మణిచంద్రప్రకాష్, నేతలు బి.రమేష్, భీమారావు రౌళో, బాసుదేవ్‌ప్రదాన్, బి.చిన్నబాబు, కె.వాసు, సంతోష్‌పట్నాయక్ పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలతో భవిష్యత్

కంచిలి: సూపర్‌సిక్స్ పథకాలతో పేదలకు భవిష్యత్ ఉంటుందని టీడీపీ నాయకులు అన్నారు. మంగళవారం కంచిలి గ్రామంలో సూపర్‌సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఉపాధి కూలీల వద్దకు వెళ్లి సూపర్ సిక్స్ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు టీవీ రమణ, హరిబాబు, సూర్యనారాయణ, మన్మథరావు, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.



యరగాం గ్రామంలో 'సూపర్‌సిక్స్' నిర్వహిస్తున్న రామ్మోహన్‌నాయుడు, రవికుమార్



ఇచ్ఛాపురం: 'సూపర్ సిక్స్' కార్డులు చూపిస్తున్న దృశ్యం



కవిటి: శిలగాంలో..



కంచిలి: ఉపాధి కూలీలకు అవగాహన కల్పిస్తున్న టీడీపీ నాయకులు

పోలీసుల వైఫల్యంపై చర్యలు తీసుకోవాలి

- ఎమ్మెల్యే అశోక్ డిమాండ్

కవిటి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న ప్రజాగళం సభలో పోలీసుల భద్రతా వైఫల్యంపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బి.అశోక్ డిమాండ్ చేశారు. రామయ్యపుట్టుగలోని తన స్వగృహంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజాగళం సభలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధాని భద్రత, జన నియంత్రణ, ట్రాఫిక్ చూడాల్సిన పోలీసులు ఎందుకు పట్టించుకోలేదో విచారణ చేపట్టాలని కోరారు. ఈ రాష్ట్రంలో అరాచక పాలనను అంతం చేయాలని ప్రధాన మంత్రి పిలుపునిచ్చారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్

విచారణ చేపట్టాలి: మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవి

అరసవల్లి: ప్రధాని నరేంద్రమోదీ హాజరైన ప్రజాగళం సభ భద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు అధికారులపై విచారణ చేపట్టి కారకులపై తక్షణం చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే, శ్రీకాకుళం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుండ లక్ష్మీదేవి డిమాండ్ చేశారు. అరసవల్లిలోని తన నివాసంలో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ప్రధాని సభకు పోలీసులు సరైన భద్రత కల్పించక పోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా సభ విజయవంతం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయ కులు మాదారపు వెంకటేష్, చిట్టి నాగభూషణం, జల్లు రాజీవ్, వెలమల శ్రీనివాస్, విభూది సూరిబాబు, సాధు శ్రీను, బుక్కా యుగంధర్, ముద్దాడ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు. ● ప్రజాగళం సభ భద్రతా వైఫల్యంపై విచారణ చేపట్టాలని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పీఎంజే బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక టీడీపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉద్దేశపూర్వకంగా ఈ సభకు అడ్డంకులు సృష్టించారని, ఎవరెన్ని కుట్రలు చేసినా టీడీపీ జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు సభను దిగ్విజయం చేశారని కొనియాడారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు బొనిగి భాస్కరరావు, జోగారావు, ప్రధాన విజయ రాం, సింతు సుధాకర్, కొమ్మనాపల్లి వెంకటరామరాజు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవి

విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

- చెక్ పోస్టుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి
- కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్

రణస్థలం, మార్చి 19: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో చెక్‌పోస్టుల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ మన్‌జీర్ జిలానీ సమూన్ ఆదేశించారు. మంగళవారం పైడిభీమవరం జాతీయ రహదారి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును ఆయన సందర్శించారు. చెక్ పోస్టుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వాహనాల తనిఖీ ముమ్మరం చేయాలని సూచించారు. అనుమానస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించాలన్నారు. విధినిర్వహణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం కోష్ట జడ్పీ హైస్కూల్ 182, 183 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్వో ఎస్వీ లక్ష్మణమూర్తి, సీఐ జి.రామచంద్రరావు, తహసీల్దార్లు ఎల్.రామారావు, పి.లక్ష్మీదేవి పాల్గొన్నారు.

కంచిలి: మండలంలోని ఘాటిముకుందపురం చెక్‌పోస్టును సోమవారం రాత్రి ఎస్పీ రాధిక పరిశీలించారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అక్రమంగా మద్యం, మాదక ద్రవ్యాలు తరలించకుండా చూడాలని సూచించారు ఆమె వెంట సీఐ మల్లేశ్వరరావు, ఎస్ఐ రాజేష్ ఉన్నారు.



రణస్థలం: పైడిభీమవరం చెక్ పోస్టును పరిశీలిస్తున్న కలెక్టర్

బలరాంపురంలో ఫ్లాగ్ మార్చ్

గార: మండలంలోని సముద్ర తీర గ్రామం బలరాంపురంలో మంగళవారం సాయంత్రం పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. గార ఎస్.ఐ. కె.కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో సెంట్రల్ పోలీసు ఫోర్స్ ఈ ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్నారు. ప్రశాంత ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్ఐ కోరారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

ఇచ్ఛాపురం: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి స్థాయిలో సహకరించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుదర్శన్ దొర కోరారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో టీడీపీ, వైసీపీ, బీజేపీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల నిబంధనలు ఎవరూ ఉల్లంఘించరాదని తెలిపారు. కార్యక్రమంలో ఎలక్షన్ డీటీ శ్రీహరి, నాయకులు కళ్ల ధర్మారావు, చిట్టిబాబు, నూకయ్యరెడ్డి, బుద్దాల నిర్మలరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

ఓటు హక్కు వజ్రాయుధం అని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని ఏపీఎం సనపల ప్రసాద్ అన్నారు. మంగళవారం మండల సమైఖ్య కార్యాలయంలో ఎస్‌హెచ్‌జీ సభ్యులతో సమావేశం నిర్వహించి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఇచ్ఛాపురం పట్టణంలో ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు.

మహిళా ఓటింగ్ శాతం పెరగాలి

సరుబుజ్జిలి: ఈ ఎన్నికల్లో మహిళా ఓటింగ్ శాతం పెరగాలని తహసీల్దార్ జి.రమేష్‌బాబు అన్నారు. మంగళవారం బూర్జ తహసీల్దార్ ఎస్వీ అంబేద్కర్‌తో కలసి మండలంలోని పురుషోత్తపురం గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు వేయాలని సూచించారు. ఎటువంటి ప్రలోభాలకు లొంగవద్దన్నారు. ఎవరైనా భయభ్రాంతులకు గురిచేస్తే ధైర్యంగా ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఏపీవోటీ పార్వతి, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటే వజ్రాయుధం

ఆమదాలవలస: ఓటే వజ్రాయుధమని క్రాంతి పథం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. ఓటు హక్కును వినియోగించుకోవాలని మంగళవారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వెదుర్లవలస గ్రామ సంఘం లీడర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం: ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం



ఆమదాలవలస: ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా ఆంజనేయ విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు

ఇచ్ఛాపురం: పురపాలక సంఘం పరిధి 7, 8 వా ర్డుల జంక్షన్ డబ్బూరి వీధి కాళికా మందిరం పక్కన నూతనంగా నిర్మించిన పంచముఖ ఆంజనేయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా మహిళలు బాహుదా నదీ జలాలతో యాత్ర చేపట్టారు. మంగళవారం నదీ స్నానాలు ఆచరించిన మహిళలు కలశా లతో బాహుదా జలాలు తీసుకొచ్చి స్వామివారికి అభిషేకం చేశారు. రెండు రోజుల ప్రతిష్ఠ ఉత్సవాలు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



నదీ జలాలతో ఆలయానికి వెళ్తున్న మహిళలు

వేడుకగా కంచమ్మ తల్లి సంబరం



అమ్మవారి ఘటంతో ఎమ్మెల్యే అశోక్

కంచిలి: కంచిలి గ్రామ దేవత కంచమ్మతల్లి సంబరం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఘటాలతో మహిళలు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే బెందాళం అశోక్ అమ్మవారి ఘటం ఎత్తుకున్నారు. అమ్మవారి గుడివరకు వెళ్లి పూజలు చేశారు. టీడీపీ నాయకులు టీవీ రమణ, కురయ్య, జగదీష్ పట్నాయిక్, మాదిన ఆనంద్, భాస్కరరావు, పురుషోత్తం పాల్గొన్నారు.

గురుపూజ మహోత్సవం

జి.సిగడాం: ఎందువ పంచాయతీ నర్సింహపురం శివరామ దీక్షిత అచలగురువు ఆశ్రమంలో మంగళవారం గురుపూజ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అచలగురు చిత్రపటాన్ని గ్రామాల్లో ఊరేగించారు. రెండు రోజుల పాటు గురు భక్తులకు సన్మాన, సత్కారాలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆశ్రమ ధర్మకర్త అల్లు జోగినాయుడు మాస్టారు తెలిపారు.

కళాశాల ప్రిన్సిపాల్‌గా సాదయ్య

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా జె.సాదయ్య మంగళవారం బాధ్యతలు చేపట్టారు. పాయకరావుపేట జూనియర్ కళాశాలలో ఫిజిక్స్ లెక్చరర్‌గా పనిచేసిన సాదయ్య పదోన్నతిపై ఇచ్ఛాపురంలో ప్రిన్సిపాల్‌గా విధుల్లో చేరారు.

కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తులు

లావేరు: మురపాక కేజీబీవీలో ఆరోతరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు విద్యార్థినుల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు ప్రత్యేకాధికారిణి బి.సుధ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతిలో 40 సీట్లు, ఇంటర్ ఎంపీసీలో 40 సీట్లు ఉన్నట్లు చెప్పారు. దరఖాస్తులను ఏప్రిల్ 11 వరకు ఆన్‌లైన్‌లో చేసుకోవాలని సూచించారు.

మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలి

సోంపేట: మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలని ఆంధ్రావలస మత్స్యకార సంఘం అధ్యక్షుడు కోనేటి వెంకటరావు కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చుతామని రాజకీయ పార్టీలు స్పష్టమైన హామీ ఇవ్వాలన్నారు. ఎన్నికల సమయంలో హామీలు వచ్చి అధికారంలోకి వచ్చాక మరచిపోతున్నారని వాపోయారు.

ఆపోటా నూతన కార్యవర్గం

కవిటి: ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ (ఆపోటా) కవిటి మండల శాఖ నూతన కార్యవర్గాన్ని మంగళవారం సహలాలపుట్టుగలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కేశవపురియా, ఉపాధ్యక్షుడిగా లింగరాజు పట్నాయక్, కార్యదర్శిగా మనోజ్‌కుమార్ మహరణ, సహాయ కార్యదర్శిగా ప్రదీప్‌కుమార్ గౌడ, కోశాధికారిగా ఉషాకిరణ్ గౌడ, కార్య నిర్వహక సభ్యులుగా వై.బాలరాజు, బి.దేవదాసు, తరణిప్రదాన్, తులసీప్రదాన్, రశ్మిత పతిలను ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన్ దొళాయి అధ్యక్షతన ఈ ఎన్నిక నిర్వహించారు.

ఎడాక్స్ కోర్సులను వినియోగించుకోవాలి

ఎచ్చెర్ల: అంబేడ్కర్ యూనివర్సిటీ, రాష్ట్ర ఉన్నత విద్యా మండలితో కలిసి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఎడాక్స్ కోర్సులను జిల్లాలోని డిగ్రీ, పీజీ విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.సుజాత తెలిపారు. వర్సిటీ అనుబంధ కళాశాలలకు చెందిన ప్రిన్సిపాళ్లతో మంగళవారం ఆన్‌లైన్ సమావేశం జరిగింది. ఈ కోర్సులకు నమోదు చేసుకున్న విద్యార్థులకు లాగిన్ సంబంధిత వివరాలను వారి ఈ-మెయిల్‌కు పంపించామన్నారు. ఈ లింకును ఓపెన్ చేసి సుమారు 1500కు పైగా ఉన్న ఎడాక్స్ కోర్సుల్ని పొందవచ్చన్నారు. ఈ నెల 21 వరకు మాత్రమే ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఎడాక్స్ అడ్మిన్ డాక్టర్ జి.రామకృష్ణ, ప్లేస్‌మెంటు అధికారి కె.విద్యాసాగర్, బీసీడీఈ కోఆర్డినేటర్ బి.విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ముమ్మర తనిఖీలు

శ్రీకాకుళంక్రైం: ఎన్నికల నేపథ్యంలో నగర శివారు ప్రాంతాల్లో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. టూటౌన్ ఎస్ఐ హరికృష్ణ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేశారు. సుమారు 60 వాహనాలను తనిఖీ చేయగా 17 వాహనాలకు ధ్రువపత్రాలు, లైసెన్స్‌లు లేకపోవడంతో రూ.13 వేల అపరాధ రుసుం విధించారు. అలాగే వన్‌టౌన్ ఎస్ఐ బలివాడ గణేష్ ఆధ్వర్యంలో పాతబస్టాండ్ పరిధిలో వాహన తనిఖీలు చేపట్టారు. ధ్రువపత్రాలు లేని 15 వాహనాలకు అపరాధ రుసుం విధించారు. టూటౌన్ హెచ్‌సీలు మోహనరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఒకటో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

ఇచ్ఛాపురం: ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో ఉచిత సీట్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో కె.అప్పారావు ఒక ప్రకటనలో కోరారు. విద్యా హక్కు చట్టం కింద ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను నిరుపేద, బలహీన, మైనార్టీ వర్గాల కుటుంబాలకు చెందిన పిల్లలకు ప్రభుత్వం కేటాయించిందన్నారు. 25 శాతం సీట్లల్లో అనాథలు, హెచ్‌ఐవీ బాధితులు, దివ్యాంగులకు చెందిన పిల్లలకు 5 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 4 శాతం, బీసీ, మైనార్టీ, ఓసీలకు చెందిన బలహీన వర్గాల పిల్లలకు 6 శాతం సీట్లు కేటాయించినట్లు చెప్పారు. దీనికి గ్రామీణ ప్రాంతాలకు చెందిన కుటుంబాలకు ఏడాదికి రూ.1.20లక్షల ఆదాయం, పట్టణ ప్రాంతాల వారికి రూ.1.40 లక్షల వార్షిక ఆదాయం ఉన్నవారే అర్హులని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అనంతరం రాష్ట్ర స్థాయిలో లాటరీ ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తారని చెప్పారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు సన్మానం

ఆమదాలవలస: రెండో అదనపు జిల్లా సెషన్స్, మహిళా కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన సీనియర్ అడ్వకేట్ చింతాడ సత్యనారాయణను మంగళవారం సన్మానించారు. బీజేపీ నాయకుడు పాతిన గడ్డెయ్య, న్యాయవాదులు అన్నెపు సత్యనారాయణ, గురుగుబిల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.